# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 23 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 270

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






# పర్యాటకులపై ఉగ్ర ఘాతుకం..



## 27 మంది మృతి.

2లో

- చనిపోయిన వారిలో హైదరాబాద్ వాసి, కర్ణాటక వ్యాపారి..
- క్షతగాత్రుల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వాసులు
- సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు
- పహల్గాం పట్టణానికి 6 కి.మీ.దూరంలో దారుణం
- రక్తసిక్తమైన మినీ స్విట్జర్లాండ్ ఇది అత్యంత ఘాతుకం...
- తీవ్రంగా ఖండించిన ముర్ము, మోదీ, ట్రంప్, పుతిన్ సహా పలువురు నేతలు
- సౌదీ అరేబియా పర్యటన కుదించుకుని మోదీ తిరుగుపయనం

చుట్టూ ఎత్తైన పర్వతాలు, చెంతనే అందమైన లోయ, దాని అంచునే విశాలమైన మైదానంలో చిక్కగా పరుచుకున్న పచ్చికబయలు... ఆహ్లాదకరమైన వాతావరణంలో రమణీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ దేశ విదేశాల పర్యాటకులు ఆదమరిచి ఉన్న వేళ... ఉగ్రమూక తుపాకులతో విరుచుకుపడింది.

# జపాన్ పెట్టుబడులు.. రూ.12,062 కోట్లు!

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటించిన తెలంగాణ రైజింగ్ బృందం పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. ఏడు రోజుల పర్యటనలో రూ.12,062 కోట్ల పెట్టుబడులు సాధించింది.**

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటించిన తెలంగాణ రైజింగ్ బృందం పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. ఏడు రోజుల పర్యటనలో రూ.12,062 కోట్ల పెట్టుబడులు సాధించింది. వీటి ద్వారా తెలంగాణలో యువతకు దాదాపు 30,500 ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ.. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది.రూ.1,000 కోట్లు ప్రారంభ పెట్టుబడి పెట్టనుంది. మొత్తంగా రూ.5,000 కోట్ల పెట్టుబడులకు అంచనా వేసింది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ.10,500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి. తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ)తోనూ ఒప్పందం చేసుకోగా.. ఆ సంస్థ రూ.562 కోట్లతో రుద్రారంలో విద్యుత్ పరికరాలు, సామగ్రి తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పనుంది. వీటి ద్వారా 30 వేల ఉద్యోగాలు లభించే అవకాశాలున్నాయి. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'టామ్ కామ్'తో టెర్న్, రాజ్ గ్రూప్‌లు చేసుకున్న ఒప్పందాల ఫలితంగా.. తెలంగాణకు చెందిన 500 మందికి జపాన్‌లో ఉద్యోగ నియామకాలకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం ఈ నెల 15న రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరు మీదుగా జపాన్ పర్యటనకు వెళ్లింది. 16న టోక్యో చేరుకుని.. 22 వరకూ పర్యటించింది. ఏడు రోజుల పర్యటనలో జపాన్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించింది. మురసాకి

రివర్ మ్యూజియాన్ని, ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సందర్శించింది. మంగళవారం హిరోషిమా ఉపగవర్నర్‌తో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించింది. ముఖ్యమంత్రి బృందం బుధవారం హైదరాబాద్‌కు చేరుకోనుంది. ఈ పర్యటనలో సీఎం వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ కె.రఘువీర్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్,

సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులున్నారు.



- రాష్ట్రంలో దాదాపు 30 వేల ఉద్యోగావకాశాలు
- పలు దిగ్గజ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- హిరోషిమా ఉపగవర్నర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి బృందం భేటీ
- ఏడు రోజుల పర్యటన ముగించుకొని నేడు రాష్ట్రానికి..

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల



2లో

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



2లో

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు

తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి



2లో

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



2లో

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

- కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక

**"సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది.**

**హైదరాబాద్:** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 2లో



వేగుచుక్క

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యుయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై

సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం




తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు.

ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

**న్యూఢిల్లీ:** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ

పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.



# పర్యాటకులపై పంజా

పహల్గాం: జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొందిన అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం సమీప బైసరన్ లోయలోని పచ్చని మైదానంలో విహరిస్తున్న పర్యాటకులను సాయుధ ముష్కరులు చుట్టుముట్టి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న నిఘా విభాగం అధికారి మనీశ్ రంజన్, కర్ణాటకకు చెందిన వ్యాపారి మంజునాథ్ ప్రాణాలు కోల్పోయారు. పర్వతాల మధ్య ఉండే బైసరన్ ప్రాంతానికి కాలినడక లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది. కాల్పుల్లో గాయపడిన వారిలో కొందరిని గుర్రాలపై కిందకు తరలించారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను రంగంలోకి దించారు.

ఉగ్రవాదులు జరిపిన కాల్పులతో పడిపోయిన ఓ వ్యక్తి వద్ద రోదిస్తున్న మహిళ

ఘాతుకానికి పాల్పడింది ఎవరు?

కశ్మీర్‌లో కొంతకాలం నుంచి పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఉగ్రవాదులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది గాలిస్తున్నారు.

ఉగ్రదాడి జరిగిన ప్రాంతాన్ని చూపిస్తున్న ఓ యువతి

అమర్‌నాథ్ యాత్రను అడ్డుకునే కుట్ర

అమర్‌నాథ్ యాత్రకు పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగాయన్న సమాచారం నేపథ్యంలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. 38 రోజులపాటు కొనసాగే అమర్ నాథ్ యాత్ర జులై 3నుంచి ప్రారంభం కానుంది. దేశం నలుమూలల నుంచి లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో అమర్‌నాథ్ హిమలింగం దర్శనానికి వెళ్తుంటారు. ఈ మార్గాల్లో ఒకటి అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం నుంచి 48 కి.మీ. దూరం ఉండగా, మరొకటి గందర్బల్ జిల్లా బాల్తాల్ నుంచి 14 కి.మీ. దూరం ఉంటుంది.

పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన ప్రదేశానికి వెళ్తున్న భద్రతా సిబ్బంది

నేడు పహల్గాంకు అమిత్ షా

సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఉగ్రదాడిని ఖండించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్లో మాట్లాడారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘటనాస్థలాన్ని సందర్శించాలన్న ప్రధాని ఆదేశంతో హోంమంత్రి అమిత్ షా హుటాహుటిన మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. భద్రతా సంస్థల ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. ఆయన వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా కూడా ఉన్నారు. బుధవారం అమిత్ షా పహల్గాంకు వెళ్లనున్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యపై భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది.

# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

నిజామాబాద్: నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..

పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

# తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

**విజయవాడ:** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు-న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు.తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు.

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి

**విజయవాడ:** ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలపటం పట్ల విజయవాడలో భారీ నిరసన తెలిపారు. మంగళవారం విజయవాడ బిఆర్టిఎస్ రోడ్ లో సిఐటియు అనుబంధ సంస్థ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ఆందోళన, ర్యాలీ చేపట్టారు. వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భాను నగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద సభ నిర్వహించారు. ఈ ఆందోళనలో సిఐటియు, యూనియన్ గౌరవాధ్యక్షులు డి. కాశీనాథ్, కార్యదర్శి కార్యదర్శి కే. దుర్గారావు తదితరులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఆటో కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ... ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా సంస్థలు యాప్ ల పేరుతో ఒకవైపున ప్రయాణికులను, మరోవైపున ఆటో కార్మికులను దోచుకుంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ రేట్లు-, ఇన్సూరెన్స్ ఇతర ఖర్చులు, భారీ పెనాల్టీలు పెరిగిపోయాయని, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బడా సంస్థలు పోటీ- పడుతూ ప్రయాణికులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎ÷-లాట్ ఫారం ఫీజు, కమిషన్లు పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటు-న్నాయని, ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు రాయితీలు ఇస్తున్నట్లు- మోసపూరిత ప్రకటనలు ఇస్తూ, మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనపడినా, భవిష్యత్తులో అటు- ప్రయాణికులను ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయన్నారు. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయన్నారు. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయమన్నారు. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగం అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు బడా సంస్థల యాప్ లను నిషేధించాలని కోరారు. గతంలో ప్రకటించినట్లు- కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలన్నారు. రవాణా బడా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగు చట్టాలు రూపొందించాలని అన్నారు. ప్రయాణికులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆటో, టాక్సీ, బైక్ టాక్సీ తదితర బడా సంస్థల యాప్ ల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఎటు-వంటి రక్షణ లేదనీ, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనీ, వారి శ్రమను దోచుకుంటు-న్నాయని తెలిపారు. మరోవైపు ఈ సంస్థల యాప్ లో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయని, దీనితో యాప్ లలో ఉన్న కార్మికులు, లేని కార్మికులు, మరోవైపు ప్రయాణికులు అందరూ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ యాప్ ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కార్మికులకు, ప్రయాణికులకు అండగా నిలవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీ పెనాల్టీలు విధించడం అన్యాయమన్నారు. 100 రూపాయల ఫైన్ స్థానంలో వెయ్యి రూపాయలకు ఫైన్ పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్ళు ,ఇతర వాహనాలపై భారీ పెనాల్టీలు విధించటం అన్యాయమని దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం పెనాల్టీ ల పేరుతో కొట్లాది రూపాయలు వసూలు చేసి ఖజానా నింపుకుంటు-న్నదని నిప్పులు చెరిగారు. నిబంధనలు

ఉల్లంఘిస్తున్న బడా కంపెనీలకు వత్తాసు ఇస్తూ, ప్రోత్సాహాలిస్తున్నారనీ, వారితో ఒప్పందాలు చేసుకుంటు-న్నారని మరోసారి ఆరోపించారు. ఆటో కార్మికులందరికీ వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూ.. కాకుండా 15 వేలకు సంక్షేమం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పది నెలలు గడిచినా నోరు మెదపటం లేదని అడిగారు. సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయకపోగా పెనాల్టీలు, ఇతర రూపాల్లో కార్మికుల నుండే ప్రభుత్వం భారీగా వసూలు చేయటం గర్హనీయమన్నారు. తక్షణమే ఆటో కార్మికులందరికీ హామీ ఇచ్చిన విధంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.





**భారత కబడ్డీ టీం ప్రధాన కోచ్ డా. శ్రీనివాస్ రెడ్డి.**

**టీయూ లో అంబరాన్ని అంటిన సంబరాలు.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఏప్రిల్ 22:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో సంస్కృతి మరియు క్రీడా దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట, పాటలతో ఉత్తేజపరిచారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారత కబడ్డీ టీం ప్రధాన కోచ్ డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రము క్రీడలకు అధిక బడ్జెట్ను కేటాయించడంతోపాటు క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం స్వాగతించాలని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి మానసిక ఉల్లాసంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చును అన్నారు.

**వైస్- ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు ప్రసంగిస్తూ**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యతోపాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలకు సమ ప్రాధాన్యతనిస్తున్నట్టు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి మాట్లాడుతూ, గ్రామీణ విశ్వవిద్యాలయాలలో అత్యంత ప్రతిభగల విద్యార్థులు ఉన్నారని వారు ఇక్కడి వనరులను వినియోగించుకొని అభివృద్ధి చెంది విశ్వవిద్యాలయానికి గుర్తింపు తెవాలన్నారు.

**ప్రిన్సిపల్ ప్రవీన్ మామిడాల మాట్లాడుతూ**



తెలంగాణ విశ్వవిద్యాలయం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఆచార్య కే లావణ్య డైరెక్టర్ కల్చరల్ అండ్ యూత్ సెల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. డాక్టర్ జి బాలకిషన్ డైరెక్టర్ స్పోర్ట్స్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి అనేకమంది విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొనడం విశ్వవిద్యాలయానికి గర్వకారణం అన్నారు.
అనంతరం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక , ఉపన్యాస, పాటల, డాన్స్, క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు అతిథుల నుండి బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్, కంట్రోలర్ ఆచార్య కే సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ ఆచార్య కే రవీందర్ రెడ్డి, ఆచార్య కనకయ్య, ఆచార్య అరతి, ఆచార్య వాసం చంద్రశేఖర్, బోయపాటి శిరీష, లక్ష్మణ చక్రవర్తి,
మహేందర్ రెడ్డి,ప్రసన్న శీల, డాక్టర్ సమత, ఆచార్య విద్యావర్ధిని, డైరెక్టర్ పిఆర్ఓ డాక్టర్ ఏ పున్నయ్య, డైరెక్టర్ యు జి సి సిహెచ్ ఆంజనేయులు, డాక్టర్ నాగరాజు, ఏఈ వినోద్, సాయి గౌడ్, భాస్కర్, విజయలక్ష్మి తదితర బోధన బోధ నేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## భారత ప్రభుత్వంపై ఎల్‌జీ, శాంసంగ్ దావా

**ఇ-వృథా నిర్వహణ నిబంధనలపై**

**ఇప్పటికే కోర్టుకెక్కిన డైకిన్, హావెల్స్, వోల్టాస్**

దిల్లీ: భారత ప్రభుత్వంపై దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ సంస్థలు ఎల్‌జీ, శాంసంగ్ దావా వేశాయి. తమ వ్యాపారాలపై దేశ పర్యావరణ నిబంధనలు ప్రభావం చూపిస్తున్నాయంటున్న కంపెనీల జాబితాలో ఇవీ చేరాయి. ఈ దావాలు మంగళవారం విచారణకు రానున్నాయి. తాజా పరిణామంతో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ధోరణులపై విదేశీ కంపెనీలు, మన ప్రభుత్వం మధ్య నడుస్తున్న వివాదం ముదిరినట్లయింది. ఈ వార్తలపై కంపెనీలు, భారత ప్రభుత్వం స్పందించలేదని వార్తా సంస్థ 'రాయిటర్స్' పేర్కొంది. చైనా, అమెరికా తర్వాత భారీఎత్తున ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు జమవుతోంది మన దేశంలోనే. గతేడాది దేశంలోని ఇ–వ్యర్థాల్లో 43 శాతమే రీసైకిల్ చేశారని భారత్ పేర్కొంది. ఇప్పటికే డైకిన్, భారత్‌కు చెందిన హావెల్స్, ఓల్టాస్ కూడా ప్రభుత్వంపై ఇ–వ్యర్థాల అంశంలోనే దావా వేశాయి. రీసైకిల్ చేసే కంపెనీలకు చెల్లించేందుకు ఒక ప్రాథమిక ధర నిర్ణయించాలన్న అంశానికి వ్యతిరేకంగా శాంసంగ్, ఎల్‌జీ గతంలో ప్రభుత్వంలో చర్చలు జరిపాయి. దిల్లీ హైకోర్టులో ఎల్‌జీ దాఖలు చేసిన దావా ప్రకారం. 'మా అభిప్రాయాలను తీసుకోవడంలో భారత ప్రభుత్వం విఫలమైంది. 'కాలుష్య కారకులే చెల్లింపులూ చెయ్యాలి' అంటూ మాపై పన్నులు విధించడం వల్ల ప్రభుత్వం సాధించాలనుకుంటున్న లక్ష్యాలు నెరవేరవ'ని పేర్కొంది. శాంసంగ్ కూడా తన 345 పేజీల ఫైలింగ్‌లో 'ధరల నియంత్రణ వల్ల పర్యావరణ రక్షణ లక్ష్యాలు నెరవేరవు' అని పేర్కొంది.



## బంగారం రూ.1,00,000

**రికార్డు స్థాయికి 10 గ్రాముల ధర.. కిలో వెండి రూ.98,200**

బంగారం ధర కొనుగోలుదార్లకు అందనంతగా దూసుకెళ్తోంది. అంతర్జాతీయంగా చూస్తే, అమెరికా – చైనా మధ్య మాత్రమే టారిఫ్ వివాదం అధికంగా ఉండి, మిగిలిన దేశాలతో వాణిజ్య ఒప్పందాల దిశగా ప్రయత్నాలు జరుగుతున్నా, పసిడిలోకి పెట్టుబడులు భారీగా తరలిరావడంపై బులియన్ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర సోమవారం తొలిసారిగా 3,400 డాలర్ల మార్కును అధిగమించింది. ఒక్క రోజులోనే ఔన్సు బంగారం ధర 110 డాలర్లు పెరిగి 3,424 డాలర్లకు, ఔన్సు వెండి ధర 33 డాలర్లకు చేరాయి. అమెరికా డాలర్ విలువ రూ.85.15 వద్ద ఉంది. ఫలితంగా దేశీయ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర తొలిసారిగా రూ.1 లక్షను అధిగమించింది. రాత్రి 11.30 గంటల సమయానికి అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 3,413 డాలర్లు, ఔన్సు వెండి ధర 32.6 డాలర్ల వద్ద ఉండగా, హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,00,015 వద్ద, కిలో వెండి ధర రూ.98,200 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

**ఈ ఏడాదే రూ.21,000కు పైగా పెరిగిన బంగారం**

ఈ ఏడాదిలో మేలిమిబంగారం 10 గ్రాములు రూ.21,000కు (26%) పైగా పెరిగింది. రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్– పాలస్తీనా, ఇజ్రాయెల్– హెజ్‌బొల్లా (లెబనాన్) మధ్య యుద్ధం, చైనాపై అమెరికా భారీ టారిఫ్‌లు, ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది మార్చిలో ఔన్సు బంగారం ధర 3,000 డాలర్లను మించింది. రూపాయితో పోలిస్తే, డాలర్ విలువ దాదాపు స్థిరంగా ఉన్నా.. మరికొన్ని ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే బలహీనపడుతోంది. అమెరికాలో వడ్డీరేట్లు తగ్గి, డాలర్ బలహీనపడే అవకాశాలున్నందునే, సురక్షిత పెట్టుబడి సాధనంగా భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులను అంతర్జాతీయ పెట్టుబడిదారులు మళ్లిస్తున్నారని చెబుతున్నారు. ఇవన్నీ కలిసి బంగారం ధర పెరిగేందుకు కారణమవుతోంది.

**అంతర్జాతీయ విపణికి, మనకు తేడా ఇదీ**

2024 జులై ముందు వరకు పసిడి–వెండిపై 18% పన్ను భారం పడేది. అందువల్ల అంతర్జాతీయంగా ధర తక్కువగా ఉన్నా, ఇక్కడ మరింత అధికంగా ఉండేది. గత జులై బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాన్ని 9% తగ్గించారు. అంటే విదేశాలకు మనకు ఇంతమేర తేడా ఉంటుంది. అంతర్జాతీయంగా ధరలు పెరగడం, రూపాయితో పోలిస్తే డాలర్ విలువ అధికం కావడం వల్ల దేశీయంగా బంగారం ధర మరింత ఎక్కువగా ఉంటోంది.

# బ్యాంకింగ్, ఐటీ షేర్ల జోరు

**5 రోజుల్లో రూ.32 లక్షల కోట్ల లాభం**

**ఎఫ్ఐఐ కొనుగోళ్లు- రూ.1970.17 కోట్లు**

**డీఐఐ కొనుగోళ్లు- రూ.246.59 కోట్లు**

మన స్టాక్ మార్కెట్ వరసగా అయిదో ట్రేడింగ్ రోజైన సోమవారమూ రాణించింది. కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాల ప్రభావంతో బ్యాంకింగ్, ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడం, విదేశీ మదుపర్ల పెట్టుబడుల అండతో సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 79,000, నిఫ్టీ 24,000 పాయింట్ల ఎగువన ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 23 పైసలు పెరిగి, 85.15 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు ధర 2.34% పెరిగి 66.36 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ గత 5 ట్రేడింగ్ రోజుల్లో రూ.32 లక్షల కోట్లు పెరిగి రూ.4,25,85,629.02 కోట్ల (5 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సోమవారం ఒక్క రోజే మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్లు పెరగడం గమనార్హం.

ఆద్యంతం లాభాల్లోనే: సెన్సెక్స్ క్రితం ముగింపు (78,553.20)తో పోలిస్తే 350 పాయింట్ల లాభంతో 78,903.09 పాయింట్ల వద్ద ఆరంభమైంది. అదే ఒరవడి కొనసాగిస్తూ 79,635.05 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 855.30 పాయింట్ల లాభంతో 79,408.50 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 273.90 పాయింట్లు పెరిగి 24,125.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. గత 5 ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్ 5,561.35 పాయింట్లు, నిఫ్టీ 1,726.40 పాయింట్ల మేర దూసుకెళ్లాయి.



7 కంపెనీల షేర్లు డీలా: సెన్సెక్స్ 30 షేర్లలో 7 మినహా మిగతావన్నీ లాభాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా 5.21%, ఇండస్ఇండ్ బ్యాంక్ 4.24%, పవర్‌గ్రిడ్ 3.61%, బజాజ్ ఫిన్‌సర్వ్ 3.47%, మహీంద్రా అండ్ మహీంద్రా 3.19%, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 2.92%, యాక్సిస్ బ్యాంక్ 2.62%,
కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.49% పెరిగాయి. అదానీ పోర్ట్స్
1.32%, హిందుస్థాన్ యునిలీవర్ 1.04%, ఐటీసీ 1.04%, ఏషియన్ పెయింట్స్ 0.99%, నెస్లే ఇండియా 0.67%, సన్ ఫార్మా 0.4% నష్టపోయాయి.

2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.26 (260%)ను మధ్యంతర డివిడెండుగా చెల్లించేందుకు ముత్తూట్ ఫైనాన్స్ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది.

## ఏడాదికి 80 లక్షల ఉద్యోగాల సృష్టి

**భారత్‌లో వచ్చే 10-12 ఏళ్లు సాధ్యమే : ముఖ్య ఆర్థిక సలహాదారు నాగేశ్వరన్**



న్యూయార్క్: వచ్చే 10–12 ఏళ్లలో, ఏడాదికి కనీసం 80 లక్షల ఉద్యోగాలను భారత్ సృష్టించగలదని భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి.అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో తయారీ రంగ వాటాను పెంచడం ద్వారా, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. దీన్ని సాధించాలంటే బాహ్య పరిస్థితులు అతి పెద్ద సవాలుగా ఉన్నాయని తెలిపారు. కొవిడ్ తర్వాత తయారీ రంగంలో చైనా ఆధిపత్యం సాధించిందని, అదే తరహాలో జీడీపీలో తయారీ రంగ వాటాను పెంచుకోవాలని భారత్ చూస్తోందని తెలిపారు. కొలంబియా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ అండ్ పబ్లిక్ అఫైర్స్‌లో భారతీయ ఆర్థిక విధానాలపై నిర్వహించిన 'కొలంబియా ఇండియా సమ్మిట్ 2025'లో అనంత నాగేశ్వరన్ మాట్లాడారు. 'కృత్రిమ మేధ, సాంకేతికత, రోబోటిక్స్ వంటివి ఈ ప్రయాణంలో కీలకపాత్ర పోషిస్తాయి. మన దేశం పరిమాణం పరంగా, భారీ సంక్లిష్ట సవాళ్లను అధిగమించాలి. మనం సృష్టించాల్సిన ఉద్యోగాల సంఖ్యను పరిశీలిస్తే, ఏడాదికి 80 లక్షలుగా ఉన్నాయి. కృత్రిమ మేధ అనేది ప్రారంభ స్థాయి ఉద్యోగాలను తీసివేయడంలో పెద్ద పాత్ర పోషించే అవకాశం ఉంది. తక్కువ ఐటీ ఆధారిత సేవల ఉద్యోగాలు కూడా ముప్పులో పడొచ్చ'ని ఆయన తెలిపారు.

## అమెరికాతో అక్టోబరు కల్లా ఒప్పందం

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

శాన్‌ఫ్రాన్సిస్కో: ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ)పై అమెరికా ప్రభుత్వంతో భారత్ చాలా చురుగ్గా చర్చలు జరుపుతోందని.. తొలి దశ ఒప్పందంపై ఈ ఏడాది సెప్టెంబరు–అక్టోబరు కల్లా సంతకాలు జరిగే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 'అమెరికాతో చర్చల కోసం ఈ ఏడాదినే ప్రధాని మోదీ, వాణిజ్య మంత్రి గోయల్ ఇక్కడకు వచ్చారు. ఇపుడు ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకు సమావేశాల కారణంగా నేనూ వచ్చాను. వాణిజ్య, ఆర్థిక శాఖ మంత్రులను కలవాల్సి ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోదీని ఆయన కలవనున్నార'ని నిర్మలా సీతారామన్ తెలిపారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) తరహాలో బీటీఏ కుదుర్చుకోవాలని అమెరికా, భారత్ భావిస్తున్నాయని, రెండు దశల్లో బీటీఏ పూర్తి చేయాలన్నది లక్ష్యమని వివరించారు.'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార టారిఫ్‌లు విధించారనే కారణంతో మేము అమెరికాతో చర్చలు జరపడం లేదు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా సాగుతోంది. దీన్ని మరింతగా పెంచుకునే దృక్పథంతో సాగుతున్నాం' అని నిర్మల పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో ఆయుధాల ఉత్పత్తి

**ప్రారంభించిన ఎంఈఐఎల్ గ్రూప్ సంస్థ ఐకామ్**




హైదరాబాద్: రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించే చిన్న ఆయుధాల తయారీ కోసం, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు మేఘ ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఐకామ్ టెలీ లిమిటెడ్ సోమవారం వెల్లడించింది. ఆయుధ తయారీ కోసం యూఏఈకి చెందిన ఎడ్జ్ గ్రూప్ అనుబంధ సంస్థ కారకల్ సాంకేతిక సహకారం ఇస్తోంది. కారకల్ పేరుతోనే ఆయుధాలను తన సమీకృత ఇంజినీరింగ్ విభాగం ఆవరణలో ఐకామ్ తయారు చేయనుంది. ఇక్కడ తయారయ్యే ఆయుధాలు భారత సాయుధ దళాలు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్, సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసు, ఎస్‌పీజీ సంస్థల అవసరాలు తీరుస్తాయి. వివిధ దేశాలకు ఆయుధాల ఎగుమతికి కూడా కారకల్ ఈ కేంద్రాన్ని వినియోగించుకుంటుంది. ఈ కర్మాగారంలో భారత రక్షణ దళాలతో పాటు, ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఆయుధాలను తయారు చేస్తామని ఐకామ్ టెలీ ఎండీ సుమంత్ పాతూరు తెలిపారు. కార్ 816 క్లోజ్ క్వార్టర్స్ బాటిల్ రైఫిల్, కార్ 817 అసాల్ట్ రైఫిల్, తేలికపాటి సీఎస్ఆర్ 338 బోల్ట్–యాక్షన్ స్నైపర్ రైఫిల్, .338 లాపువా మాగ్నమ్ క్యాలిబర్, సీఎస్ఆర్ 308–బోల్ట్ యాక్షన్ స్నైపర్ రైఫిల్, .308 విన్‌చెస్టర్ క్యాలిబర్, సీఎస్ఆర్ 50 బోల్ట్–యాక్షన్ యాంటీ మెటీరియల్ స్నైపర్ రైఫిల్ వంటివి ఇక్కడ ఉత్పత్తి చేస్తామన్నారు. సమగ్ర శ్రేణి ఆయుధాల తయారీ కేంద్రంగా ఇది పనిచేస్తుందని వివరించారు. చిన్న ఆయుధాల సాంకేతికత బదిలీకి సంబంధించి రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందం ఇదేనని కారకల్ సీఈఓ హమద్ అల్ అమెరి పేర్కొన్నారు.

## రూ.500 నోట్లకు నకిలీల బెడద

**పట్టుకోలేనంత పకడ్బందీగా ముద్రణ**

**కేంద్ర హోంశాఖ, ఆర్‌బీఐ హెచ్చరికలు**

హైదరాబాద్: మీ జేబులో రూ.500 నోట్లు ఉన్నాయా.. ఎవరి నుంచి అయినా ఈ నోట్లు తీసుకుంటున్నారా.. తస్మాత్ జాగ్రత్త. అవి నిజమైన నోట్లా లేక నకిలీవో అనేది నిర్ధారించుకోవాల్సిందే. లేకపోతే ఇబ్బందుల్లో పడాల్సి వస్తోంది. మార్కెట్లోకి వెల్లువలా నకిలీ రూ.500 నోట్లు
వచ్చిపడటమే ఇందుకు కారణం. బ్యాంకు ఉద్యోగులు సైతం గుర్తించలేనంతగా అసలైన నోట్ల మాదిరిగానే నకిలీలను
ముద్రించి, చెలామణిలోకి తెస్తున్నట్లు అధికార వర్గాలు హెచ్చరిస్తున్నాయి. అధునాతన టెక్నాలజీని వినియోగించి ముద్రిస్తున్న ఇటువంటి నోట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్ర హోంశాఖ సూచించింది. నకిలీ నోట్ల విషయంలో డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఎఫ్ఐయూ (ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్), సీబీఐ, ఎన్ఐఏ, సెబీ తదితర సంస్థలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ సమస్యకు మూలాన్ని కనుగొనాలని ఈ సంస్థలకు సూచించింది.

# ఇంటర్ ఫలితాల్లో "కాకతీయ" హవా.



22-04-2025 న విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఫస్టియర్, సెకండియర్ కాకతీయ విద్యార్థులను అభినందిస్తున్న కాకతీయ IIT/NEET Academy డైరెక్టర్ Ch. Ramoji Rao (IITIAN), కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ Ch. Tejaswini M.Tech (Ph.D)

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 22:**

ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని "కాకతీయ" విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ మార్కులతో హవా కొనసాగించారు. అన్ని గ్రూపుల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్. విజయ లక్ష్మి ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా కాకతీయలో నాణ్యమైన విద్యా బోధన వల్లే ర్యాంకులు సాధ్యం అయ్యాయని పేర్కొన్నారు.

**ఇంటర్ సెంకడ్ ఇయర్ ఫలితాల్లో....**

ఇంటర్ సెంకడ్ ఇయర్ ఫలితాల్లో సఫా అఖీల్ ఎంపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, త్రిషా చౌదరి 991/1000మార్కులతో స్టేట్ ఐదో ర్యాంకు, ఆయేషా ఫాతిమా ఎంపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఏడో ర్యాంకు, ఎం. లోకేష్ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు, టి.శ్రీలేఖ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే బైపీసీలో అంతుల్ హది హెమ్రీనా 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, జునరియ అంబర్ 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, సోహా సనలియా 988/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని పేర్కొన్నారు.

ఎంఈసీలో అన్మోల్ సర్వత్ 983/1000 స్టేట్ ర్యాంకు, సీఈసీలో ఎస్. వేధిక 966/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారని తెలిపారు.

**ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో..**

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో బి. కావ్యశ్రీ 467/470 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు, ఎం.హర్షత 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టి. నిత్యశ్రీ 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, ఎం.మ్రుదుల 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, బి.లాస్యశ్రీ 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, కె. కీర్తి 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, ఎం. అశ్రిత 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించారు. బైపీసీలో హనియా ఉమేమా 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, వి. ఇందు 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టుబా ఫాతిమా 434/470మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, రింషా అనం 434/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, వై.శ్రీనిత్య 434/440 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ లు రామోజీ రావు, తేజస్విని అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు.



Safa Aqeel
MPC - 992/1000



Trisha Choudary
MPC - 991/1000



Amtul Hadi Mehreena
BPC - 992/1000



Ayesha Fathima
MPC - 988/1000



Zunaria Amber
BPC - 992/1000



B. Kavyasri
MPC - 467/470



M. Harshitha
MPC - 466/470



T. Nithya Sree
MPC - 466/470



Haniya Umema
BPC - 435/440



V. Indu
BPC - 435/440

**రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ దుందుభి.**
**కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యా బోధన.**
**అందువల్లే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు.**
**కళాశాల చైర్మన్ విజయలక్ష్మి వెల్లడి.**
**విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ లు రామోజీ రావు, తేజస్విని.**

# ఇంటర్ ఫలితాలు...
# జిల్లాలో సత్తా చాటిన బాలికలు.

**59.25 శాతం ఉత్తీర్ణత.**
**ఇంటర్ విద్య అధికారి రవికుమార్.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 22:**

ఇంటర్ ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. రెండో సంవత్సరం విద్యార్థులు 59.25శాతం, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 53.37శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఫస్టియర్, సెకండియర్ లో బాలికలు పైచేయి సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 70శాతం, ఫస్టియర్ లో 64శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు.రెండో సంవత్సరం జనరల్ కోర్సుల్లో మొత్తం విద్యార్థులు 13,945 మంది హాజరుకాగా, వీరిలో 8,117 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 7,657 మంది హాజరుకాగా 5,309 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలురు 6,228 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,808 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే రెండో సంవత్సరం ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 2,042 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,231 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 814 మంది పరీక్షలకు హాజరుకాగా 666 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 1,228 మంది పరీక్షలకు హాజరు కాగా 565 మంది ఉత్తీర్ణులయ్యారు.

మొదటి సంవత్సరం జనరల్ కోర్సుల విద్యార్థులు మొత్తం 15,056 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 8,035 మంది ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో బాలికలు 8,074 మంది హాజరు కాగా 5,191 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలురు 6,982 మంది పరీక్షలకు హాజరు కాగా 2,844 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 2,790 మంది పరీక్షలకు హాజరుకాగా 1,223 ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలికలు 1,111 మంది హాజరు కాగా వీరిలో 756 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 1,679 మంది పరీక్షలకు హాజరుకాక 467 మంది ఉత్తీర్ణులయ్యారు.

# ఎస్ఆర్కే, వీఆర్కే కు రాష్ట్ర స్థాయి ర్యాంకులు.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 22:**

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ఎస్ఆర్కే, వీఆర్కే విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండియర్?లో బైపీసీలో ఏ. పూర్వజ 994/1000, ఎంపీసీలో విద్వేష్ 993/1000, సీఈసీ నందిని 935/1000 మార్కులు సాధించారు.ఫస్టియర్?లో వీఆర్కే కళాశాలకు చెందిన మైథిలి ఎంపీసీ 467/470, బైపీసీలో నవోదయ 434/440, సీఈసీలో అనన్య 491/500, ఒకేషనల్ ఫలితాలలో అఖిల ఎంపీహెచ్?డబ్ల్యూ 496/500, ప్రభంజన్ ఎంఎల్?టీ 488/500, జస్వంత్ ఈటీ 464/500 సాధించారు. ఎస్ఆర్కే కళాశాలకు చెందిన విద్యార్థులు సెకండియర్?లో ఇందువర్షా 991/1000, ఇంటర్ సెకండియర్?లో శ్రీచరణ్ ఎంపీసీ 464/470, శ్రీజ సీఈసీ 461/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సీఈవో డా.జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, ఎస్?ఆర్?కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రి, శంకర్, డీన్ నవీన్ కుమార్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, బాల్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలో "ఎకో టూరిజం".

**ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి.**
**కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 22**



తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిలిచే ప్రాంతాలను ఎకో టూరిజం ప్రదేశాలుగా తీర్చిదిద్దుతామని ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నిలిచే నందిపేట మండలం ఉమ్మెడ, జలాల్పూర్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించేందుకు ఎకో టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్ తో కలిసి సీసీఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం నిజామాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి అటవీ, రెవెన్యూ, నీటి పారుదల తదితర శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలో ఎకో టూరిజం అభివృద్ధి కోసం అనువైన పరిస్థితుల గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమగ్ర వివరాలతో నివేదికలు సమర్పిస్తే, తక్షణమే మంజూరీ తెలుపుతూ, నిధులు కేటాయిస్తామని అన్నారు. రాష్ట్రంలోని అనువైన ప్రాంతాలను పర్యావరణహితంతో కూడిన పర్యాటక ప్రదేశాలుగా
అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఎకో టూరిజం అభివృద్ధి చర్యలలో భాగంగా 25 సఫారీ వాహనాలను కొనుగోలు చేశామన్నారు. ఎకో టూరిజం అభివృద్ధితో ప్రజలకు కూడా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. నందిపేటలో ఎకో టూరిజం అభివృద్ధి పనులలో భాగంగా సఫారీ వాహనాల కొనుగోలు, వాచ్ టవర్, పార్కింగ్ ప్రదేశం, రెస్టారెంట్లను మొదటగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలు అయిన ఉమ్మెడలో 1.20 ఎకరాలు, జలాల్పూర్ లో 3 ఎకరాలలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఉమ్మెడ నుండి బాసర వరకు బోటింగ్ ప్రణాళికను కూడా సిద్ధం చేస్తామని అన్నారు. అలాగే ఉమ్మెడ నుండి గాదెపల్లి వరకు - 20 కి.మీ, గాదెపల్లి నుండి జలాల్పూర్ వరకు - 16 కి మీ సఫారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. 3 రోజులలో సమగ్ర ప్రణాళికలు, కావల్సిన నిధుల వివరాలతో నివేదిక సమర్పిస్తే, వెంటనే బడ్జెట్ విడుదల చేస్తామన్నారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శంకర్ భవన్ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 22:**



నగరంలోని శంకర్ భవన్ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. మంగళవారం శంకర్ భవన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, కేంద్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్య మరియు మౌలిక సదుపాయాల నాణ్యతను మెరుగుపరచడానికి పీఎం శ్రీ పథకం కింద శంకర్ భవన్ పాఠశాల ఎంపిక చేసి గత సంవత్సరం 27 లక్షలు మరియు అటల్ టింకరింగ్ ల్యాబ్ కొరకు 10 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.



కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారానే శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా శంకర్ భవన్ పాఠశాలను తీర్చిదిద్దాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకాలు పేరుకే పరిమితం అవుతున్నాయి తప్పితే ప్రభుత్వ బడులు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే తన లక్ష్యం అని శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధికి తన ట్రస్ట్ ధ్వారా సహకరిస్తానని హామీ ఇచ్చారు .విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తు, విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడి చదవాలని ఉత్తమ ర్యాంకులను సాధించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా , యోగ, వివిధ కళ రంగాలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా షిల్డ్ బహుమతులను ఎమ్మెల్యే గారు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల అధికారి సాయ రెడ్డి, హెడ్ మాస్టర్ రాంచందర్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్పర్సన్ గోదావరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 29 నుంచి తెలంగాణలో ఎంసెట్ పరీక్షలు.

**- విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన నిభందనలు.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణలో ఎంసెట్ పరీక్షలు ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అడ్మిట్ కార్డులు విడుదల అయ్యాయి. అయితే విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్ద ఇబ్బందులు పడకుండా నిబంధనలు పూర్తిగా తెలుసుకొని వెళ్ళాలి.

ఎంసెట్ పరీక్ష కేంద్రంలో ఉన్న నిభందనలను ముందుగానే తెలుసుకోవాలి.

**ముఖ్యమైన నిబంధనలు.**

**హాల్ టికెట్ :** అభ్యర్థులు తమ హాల్ టికెట్ను పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాలి. హాల్ టికెట్ లేకపోతే పరీక్షకు అనుమతించరు.

**గుర్తింపు పత్రం:**

అభ్యర్థులు తమ గుర్తింపు పత్రం ( ఆధార్ కార్డు) పాస్పోర్ట్, ఓటర్ ఐడి, ఇతరులు) పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాలి.

పరీక్షకు సమయానికి హాజరు కావడం: అభ్యర్థులు పరీక్షకు సమయానికి హాజరు కావాలి. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.

ప్రవేశం: పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందు, అభ్యర్థులు తమ వెంట తీసుకువెళ్లాల్సిన వస్తువులను తనిఖీ చేసుకోవాలి.




**డిజిటల్ పరికరాలు:**

అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి డిజిటల్ పరికరాలు (మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, ట్యాబ్లెట్లు, మొదలైనవి) తీసుకువెళ్లకూడదు.

సమాచారం: పరీక్షకు వెళ్లే ముందు, అభ్యర్థులు పరీక్ష కేంద్రం యొక్క స్థలం, మార్గం మరియు సమయం గురించి తెలుసుకోవాలి. అభ్యర్థులు పరీక్షకు వెళ్లే ముందు, వారి బట్టలు మరియు ఇతర వస్తువులను సరిచూసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు, అభ్యర్థులు వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు, అభ్యర్థులు వారికి అవసరమైన అన్ని వస్తువులను సిద్ధం చేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు, అభ్యర్థులు వారి తల్లిదండ్రులు మరియు స్నేహితులతో మాట్లాడాలి. ఈ నిబంధనలను పాటించడం ద్వారా, అభ్యర్థులు పరీక్షను సజావుగా మరియు విజయవంతంగా పూర్తి చేయవచ్చు.

# హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్లోని హిరోషిమా ప్రిఫెక్చర్ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు.

'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు-బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు-గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు.